# సంకల్ప వికల్పాలు

గంధం యాజ్ఞవల్క్యశర్మ





"నాకిలా చేయాలని 'సంకల్పం' కలిగింది.'' అంటూ మాట్లాడుతూ వుంటారు కొందరు. నాకు నవ్వు వస్తుంది.

''ఎందుకండి నవ్వుతారూ .... ?'' అంటుంది రాధ.

''ఈ మానవ సంకల్పాలకు'' అంటాను.

రాధ అదోలా చూస్తుంది........

• • •

కాలేజీలో బి.య్యే చదివే రోజులు. అభ్యుదయం విశాలభావాలు, సహృదయత ఇలాంటి పదాలకూ, నినాదాలకూ తాజ్‌మహల్, ఎల్లోరాలకున్నంత విలువ నిచ్చేకాలం—'' అది.

''జీవించటం ఏగొందిలోనో, సందులోనో జీవించటానికి కాదు, జీవితపు విలువలను చాటటానికి—'' అనే రోజులవి.

కళాశాల సాంస్కృతిక కార్యకలాపాలలో తిరిగే వాణ్ణి .... చేయూతగా చిరునవ్వుతో 'సుజాత' ఎదురయి నిలచింది. ఆ చిరునవ్వులో వేయివుణి దీపాలను వెలిగించి అర్పించింది. ఆ ప్రాతః ఉషస్సులో వికసించిన, ఆపుష్పాన్ని స్వీకరించటానికి చేయిచాచాను.

తోటి విద్యార్థులు నవ్వారు. ఈర్ష్యను ప్రకటించారు. గోడలకెక్కించారు.

'సుజాత' మరికొంచం దగ్గరయ్యింది. లెక్చరర్లు అంతా పరోక్షపద్ధతిన నీకిది కూడదని హెచ్చరించారు. ప్రిన్సిపాల్ ''నీకన్నా నీభవిష్యత్తు కన్యాకళాశాల ప్రతిష్ఠ ముఖ్యం'' అని ప్రత్యక్షంగానే హెచ్చరించారు.

నా వ్యక్తిగత సమస్యను పరిష్కరించుకోనవలసిన వాడను నేను. నా బ్రతుకు బాటను ఏర్పరచుకోనవలసిన బాధ్యత నాది. దీనిలో మరొకరి ప్రమేయం అనవసరం.... ఎవరి ప్రతిష్ఠో

''ప్రతుళ్ళిపడింది అమ్మ—'' 'నాయనా! నీఅభ్యుదయంకోసం నే చేసిన పూజా, నా ఎంతత నిరీక్షణా సమాధిభగ్నం కావలసిందేనా—'' అని ప్రశ్నించింది. ఆ మాతృమూర్తి కన్నీటి కణాలలో ప్రతిబింబించిన నిరాశ, నిస్పృహ, ఆవేదన నన్ను కలవరపెట్టాయి.


''తప్పు ఏముందమ్మా'' అని అడిగాను. నాపై ఉవ్వెత్తుగా విరుచుకొని పడుతున్న లోకం కేసి వ్రేలెట్టి చూపింది. సుజాతను సుజాత కాదు, కుజాత .... హీనజాత అంటుంది ఆలోకం. ''లోకం గర్హించేదాన్ని ''తప్పు'' అంటారు, హర్షించేదాన్ని ''ఒప్పు'' అంటారు నాయనా! తప్పునుత్యజించి ''ఒప్పు''ను స్వీకరించాలివారం'' అంది అమ్మ.

''మీరు నాకు చెప్పింది. నా సర్వస్వాన్ని మీకు అర్పిస్తూ, మీకు అంకితమవుతున్నాను. స్వీకరించండి'' అంటూ తన ఆశలన్నింటిని నాపై కేంద్రీకృతంచేసి తదేకదీక్షతో నిస్స్వార్థ సహాదిలో నన్ను సుజాత కనుల ముందు కల్పించింది.

నాన్న గతించిన నాటనుండి 15 ఏండ్లు సంవత్సరాలుగా నా భవిష్యత్తుకేసి నిరీక్షించి, ఆ భవిష్యత్తులో తనకు నిర్మాణమైన కొన్ని ''బిరుల''కోసం అన్వేషిస్తున్న అమ్మను ఆవేదన పాలుచేయడం .... క్రూరమనిపించింది.

నా ముందు తుల నిలిచింది.

ఆ తుల ముందు ''అగ్ని'' పరీక్షలో నేను నిలబడాను



కాలవాతుందనటం శోచనీయం—'' ''సుజాత కోసం ఏటిని ప్రతోసిరాజంటాను—'' అని నిష్కర్షగా చెప్పాను.

నానిర్ణయాన్ని పరమేశ్వరా హర్షించలేక పోయారు. అందుకు విచారించగల శక్తి నాకు లేకపోయింది.

నా ఈసంకల్పం నెరవేరాలనుకొన్నాను. సుజాత నాభాగస్వామిని కావాలనుకొన్నాను.

నాభవిష్యత్తు అనే, సుమారంలో పున్న వెలుగు కిరణాలకేసి అహోరాత్రాలు తేరిపార చూస్తున్నఅమ్మ''కు నివేదించాను. నాసంకల్పాన్ని.

''అంతేనా అమ్మా'' అన్నాను. ''అంతే'' నాయనా! ఆలాగేమీనాతాతముత్తవలు బ్రతికారు. ఆనియమాలతోనే వివాహం ఇల్లా సాగి నీవరకు వచ్చింది.—మురారీ! నీవు పసికందువు—నీనాన్న గతించారు. నేను ఏకాకిని .... ఈ జీవితం ఎవరి కోసం అనిపించింది. ''నీవు అనే బాంధవ్యం మిగిలి కన్పించింది. ఆనాటినుండి నిన్ను మా వంశానికి వన్నెగింది పోవాలని జీవించాను. మీ కాలానార సాంప్రదాయాలకు నీవు కాదంటున్నావో వాటిలోనే నిన్ను పెంచను—'' అమ్మ చెప్పుక పోతోంది

తాలి మొగింది ఒక వైపుకు –

జీవితంలో మొదటి ఓటమిని గ్రహించాను. ''మురారీ .... ఈ బ్రతుకు ''అధీనం'' అంటూ హృదయం కరిగి ప్రవహించగా చూపింది నమా అనాటి సాయంత్రం. ''నీవు 'సుజాత''—నా అంతరాత్మకు తెలుసు'' అనే మాటను కూడా ఆలోచించుకొని నిర్దోషి సందంగా త్రివర్ణస్ఫూర్తిగా నడిచిపోయాను.

ఆ అనాథప్రేమత ముందు నాటి సాయం సంధ్యా నాటకరంగం చీకటిగాలిలో కలిసి, దుమారంలో కన్ను ఎటు కొట్టుకొని

పోయిందో తిరిగి చూచి సానుభూతి ప్రకటించే ఔదార్యానికి కూడ నోచుకోలేకపోయాను.

సుజాతకు సంబంధించినంతవరకు జీవితాన్ని చీకటిమయం చేసికొన్నాను. తెలిసి తెలిసి సుజాత అందు జీవితాన్ని బుగ్గిపాలు చేసాను.

నాపాపం నన్ను వెంటాడింది.

ఏ భవిష్యత్తు కోసం తానిన్నాళ్లా కలలు కన్నదో.. ఆభవిష్యత్తును చూడకుండానే "అమ్మ" కనులు మూసింది. ఏమహత్తర బాంధవ్యం కోసం ఒక జీవితాన్ని వెలిపెట్టి, త్యాగాన్ని చాటుకొన్నానో ఆబాంధవ్యం తెగిపోయింది.

"నాయనా! మురారీ జీవితం అంటే ఒడి దుడుకుల ప్రోగు—సుఖదుఃఖాల సంఘర్షణ. పండిరాలిన ఆకుల్లా ఒకరి తరువాత ఒకరు అలా రాలిపోవాల్సిందే. విచారించి మనం సాధించగలి గింది శూన్యం!" అంటూ అమ్మ పినతండ్రి కొడుకు—మామయ్య ఓదార్చారు.

అమ్మ కర్మాంతరాలన్నీ మామయ్య అనే వ్యక్తి లేకపోతే నిర్వర్తించగలిగేవాణ్ణి కాదు. దుఃఖాంధ కారంలో మునిగి, కర్తవ్యమూఢుణ్ణి అయిన నాకు ప్రతి క్షణానా మామయ్య తట్టి కర్తవ్యాన్ని బోధించేవారు. 13వ రోజున ఎటువారటు వెళ్లి పోయారు, మామయ్యా బయలుదేరుతూ "మురారీ మీఅమ్మ ఆఖరిక్షణాలలో నిన్ను గురించి ఎంతో విచారించింది ....... నీకేలోటూ రానివ్వ నని మాట ఇచ్చాను .... నెత్తిన వేసికొన్న ఈ బాధ్యతలను ఎలా నిర్వర్తిస్తానో ...." అన్నారు.

సంవత్సరం తిరిగిపోయింది.

సంవత్సరీకాలకు మామయ్యా వచ్చారు. 'వస్తూనే నీవొక ఇంటివాడివి కావాలి' అన్నారు.

"ఎందుకు మామయ్యా .... అలాంటి ప్రయత్నం వద్దు .... నన్ను ఒంటరిగా వుండ నీయండి" అన్నాను. "ఛ! అలా అనరాదు నాయనా! ఇది మీఅమ్మ సంకల్పం నెరవేర్చవలసిన బాధ్యత నాపై పడింది. కాదనకు" అన్నారు మామయ్య. "అమ్మ సంకల్పం" కాదనలేక పోయాను.

మామయ్య కన్యాన్వేషణకు బయలుదేరారు. ప్రతిచోటా 'ఆ సుజాత ఏమంది—?" అని ప్రశ్నించారట. చినిగిన చెప్పులను చేతపట్టు కొని తిరిగి వచ్చారు మామయ్య—

"మురారీ! జీవితంలో ఒకప్పుడు ఆనాలోచి తంగా చేసే పనులకు ఫలితాలెంత పిచ్చివిగా వుంటాయో చూడు! ఇక నీకు పెళ్ళికాదు—' అని చెప్పి బాధపడి పోయారాయన.

నాకు పెళ్ళికాదు అనే ఈవార్తకు "అమ్మ" ఉంటే విచారించేది, అమ్మలాంటి అమృతమూర్తి సుజాతలాంటి అమృతభాండం నాకు దక్కలేదు" —నాకు పెళ్ళికాకుంటే నేనెందుకు బాధపడాలి?

నాఅదృష్టానికి సంతోషించేవారు దురదృష్టా నికి చింతిల్లేవారు అమ్మతోనే పోయారను కొన్నాను— కాని అమ్మ మామయ్యను మిగిల్చి పోయింది.

"అమ్మ" ఇంకా రెండు సంవత్సరాలు బ్రతికి వుంటే బాగుండేది .... అనే సంఘటన—" నాకు ఉద్యోగం దొరికింది.

కారు, బంట్రోతులు .... కనుసన్నలలో మెలిగే క్రింది ఉద్యోగులు ...." సంఘంలో అంతస్తు .... గౌరవము.

"అకస్మాత్తుగా మామయ్య వచ్చారు. వచ్చినందుకు సంతోషించారు. 'మంచిరోజులు వచ్చాయి నీకు మురారీ ..... సాంప్రదాయకమైన సంబంధం ఒకటి కుదిరింది కూడా ..... ముహూ ర్తాలు నిర్ణయించటమే ఆలస్యం" అన్నారు.

వద్దుమామయ్యా!" అన్నాను. "కాదు నాయనా! ఏనాటి జీవితం ఆనాటిదే. ఈజీవి తాలు పోయే ప్రొద్దులే కాని వచ్చేవికావు. నామాట విను 'మీ అమ్మ' ఆత్మసంతృప్తి పడుతుంది.'

పెళ్ళికూతురుని చూడవలసిన అవసరంలేద న్నాను .... వివాహం నిశ్చయమయింది.

వివాహం నాటి అర్ధరాత్రి పెళ్ళిపీటల మీదకు వస్తూ ఉండగా, కళ్యాణ మంటపానికి కట్టిన ఎల క్ట్రిక్ తీగ తెగి, మీదపడటంతో "వరలక్ష్మి" నిమిషాలమీద మెలికలు తిరిగి మృత్యుగర్భంలో అడుగుపెట్టింది.

"వర జాతకమలాంటిది" అన్నాయి అనేక కంఠాలు. రివ్వున వీసిరింది గాలి దుమారం. కళ్యాణ మంటపం విరిగి తునాతునకలై మాసి పోయింది మళ్ళీ నాజీవితంలో తొంగిచూడ నన్నట్లు: 'వివాహం" భయంకర స్వప్నమయింది.

జీవితం: బండి చక్రంలా చిన్నగా చుట్టిన చుట్టునే చుట్టుతూసాగిపోవటం ఆరంభమయింది నిద్ర, భోజనం....ఆఫీసు, ఫైళ్ళు కాగితాలు ఇవే నిత్యం నన్నుచూచి చిన్నగా నవ్వుకొని తమ సహచర్యాన్ని అందించేవి. వాటిలో ఎన్నాళ్ళో నూతనత్వం అన్వేషించటానికి విఫల ప్రయత్నం చేసాను.

ఆఫీసులో '30' నిండు సంవత్సరాలుగా పోగుతూ పంకాలాగుతున్న "చాడప్ప" గ్రేతోక జీవితానికి, నేనుంటున్న బంగళాముందు నిలబడి చూస్తే కనిపించే, ప్రక్కింటి రావు బహదూరు గారి చక్రాలులేని ఆస్టోక్కుకారుకు, జీవితంలో ఏం నూతనత్వం ఉంది? నాజీవితంలోను నూత నత్వం అంతగానే గోచరించే సూచనలేకప్పించాయి.

ఆశను పెనవేసికొని జీవించినంతకాలం నిరాశా నిట్టూర్పులూ తప్పవు. జీవితంలో కోరికల మందవెంతో.....ఎదురయ్యే అసంతృప్తి 'లోతూ అంతే, ఆరెండు ద్వంద్వాలు. ఒకటినంటి ఒకటి చీకటి వెలుగుల్లా వుంటూనే వుంటాయి.

• • •

ప్లానింగ్‌మీటింగుకు హాజరయి ఆ సాయం త్రము జీప్‌లో వెనక్కు బయలుదేరాను. మేఘాలు ఫెళఫెళమంటూ విజృంభించి కుండ పోత పోసాయి. చూస్తూ వుండగానే కారు పరు గెత్తేరోడ్డుమీద సెలయేరుగా గెత్తింది.మన బ్రతుకు బాటలూ ఇంతే క్షణకాలంలో తమ నామరూపా లను మార్చుకొంటాయి" అనిపించింది.

పల్లపాడు చేరేపాటికి నురుగులు కక్కుతూ వాగులేటిపాయ అడ్డువచ్చింది.

"సార్! ఈ రాత్రి వచ్చేమీద కారుపోవటం మంచిదికాదు, అన్నాడు డ్రైవరు.

ఎలాగైనా ఇంటికి చేరాలనిపించింది.— "ఆగటానికి వీలులేదు కారునడుపు" అన్నాను.

ఒడ్డునరాసుకొని ప్రవహిస్తున్న ప్రవాహాన్ని చూస్తూ— "చాల ప్రమాదం!" గొణిగాడు డ్రైవరు.

నేను అధికారిని. నా అధికారాన్నుపయోగించి నీటిమీదుగా జీపును తోలమని ఆజ్ఞాపించగలను కాని ఆనీటి ప్రవాహంతో పాటు "జీపు" ఏటిలో కలిసిపోతే......?

మేము ఏమో అయిపోతాము.

నేను ఏమయి పోతేనేం?

కానీ డ్రైవరు.......? నాలాంటి నిస్సార జీవితం కాదు అతనిది.భార్యా బిడ్డలతో కళకళలాడుతున్న నిండూ 'వసంతం'.

"మురారీ"

మౌనంగావున్న నాకు "పిలుపు" వినబడి తిరిగి చూచాను, ప్లానింగు మీటింగులో పరిచయ మైన "విశాల". విశాల స్త్రీ జనాభ్యుదయ శాఖలో పని చేస్తోంది.

"మూర్ఖం చేయకండి! దగ్గరలో ఫారెస్టు బంగళావుంది ఈరాత్రికి అక్కడ గడిపివేపోతుంది. తెల్లవారాక వెళ్ళవచ్చు" అంది. తాను బస్సులో వచ్చిందట. బస్సు నీటిప్రవాహాన్ని చూసి వెనక్కు వెళ్ళగా, తాను బంగళాలో వుండిపోవటానికి ఆగి పోయిందట.

ఒడ్డునేవున్న పదినిలువుల, తుమ్మచెట్టు ఫెళ ఫెళమంటూ నీటి ప్రవాహంలోకి కూలిపోయింది.

ఆ రాత్రికి బంగళాలోనే వుండిపోవటానికి నిశ్చయించుకొన్నాము, నేను, విశాల, డ్రైవరు గుడ వయ్య.

'జీవితాన్ని స్వర్గమయం చేసికోవటం మన చేతులలోనే వుంది. దానిని నరకంగా చేసికోవటం మనలోనే వుంది. ఎన్నాళ్ళని ఈ మోడువారిన వృక్షాలను, గాలికి ఇంకిపోయిన కొలనులను చూస్తూ నిట్టూర్చగలం....?" తన జీవితాన్ని నాజీవితాన్ని సమన్వయపరచి, సంక్షిప్తంగా మా బ్రతుకుల్లో లోపించిన దానిని వ్రేలెత్తి చూపింది విశాల.

"అప్పటికే నాజీవితంలో కావలసిన అనుభ వాలనుజీర్ణించుకొన్నాను. అమ్మకోసం'సుజాతను' జారవిడుచుకొన్నాను. నానిర్ణయాలను 'అమ్మ' కోసం త్యాగం చేశాను. ఆ తరువాతనిర్ణయించ టానికి "అమ్మ" కరువైంది. మరోసారి నా నిర్ణయాలతో నిమిత్తంలేకుండా మామయ్య నిర్ణయానికి తల ఒగ్గాను. అదీ విఫలమయింది. నాకు ఆ అనుభవాలే చాలు.

కాని నిర్లిప్తమైన నా బ్రతుకు బాటలోకి తానొక "వ్యక్తిగా" ప్రవేశించి నన్ను సంస్కరిస్తా నంటుంది—" విశాల. ఆరాత్రి బంగళాలో

ఎన్నో క్షణాలను ఆలోచనలతో పెనవేసి ఖర్చు చేశాను.

"మురారి! మీ ప్రయత్నాలలో ఓడిపోయామంటున్నారు. ఈసారి నన్ను ప్రయత్నించి చూడనివ్వండి—" అంది విశాల.

ఒక నిర్ణయానికి వచ్చి నా అభ్యంతరం లేదని చెప్పాను. తెల్లవారింది నాగులేటి ఉధృతం పూర్తిగా తగ్గింది. చప్పిమీదుగా మాజీపు ఎవరో వ్యక్తిని ఎక్కువగా మోసికొంటూ చర్రున సాగి పోయింది అవతల గట్టుకు.

"విశాల"—"మురారి"

అంటూ తెల్లవారే పాటికి నలుగురు నాకు పరోక్షం కాని పద్ధతిలో చెవులు కొరుక్కోవటం ప్రారంభించారు. గెజెటెడ్ ఆఫీసరు వీనికిదేం" అన్నట్లు కొందరు వారి హావభావాలలో ప్రదర్శించి తృప్తిపడ్డారు. నలుగురూ ఇలాదాడి ప్రారంభించేపాటికి "రిజిష్టరు" పెళ్ళిమాత్రం ఎందుకు, ఏదోమంచి రోజుచూచి, "విశాల" నాబంగళాలకు వచ్చివేస్తే సరి అని నిర్ణయించాను.

గాలిదుమారంలా మామయ్య వచ్చారు.

"నాయనా! నీకు మంచి సంబంధాలు చూస్తున్నాం. ఒకరిద్దరు రేపో మాపో మొగ్గేలాగున్నారు. ఇలాంటి సమయంలో లేనిపోని అప్రతిష్ట. నాపాట వినుకు. ముక్కూ.. మొఖం...కులం..మతం తెలియని వారితో మనకేం పొత్తు....?" అంటూ నోరూ నెత్తి కొట్టుకొని పోరాడారు, నా వివాహమనే బృహత్తర కార్యక్రమంలో అహొరాత్రాలూ శ్రమిస్తున్న మామయ్య.

నా సమాధానం చెప్పాను. నాబంగళాలో మంచి నీళ్ళన్నా ముట్టకుండా వెళ్ళారు మామయ్య.

చరిత్రలో ఏనాడు జన్మించాడో ఆకాశరామన్న. వాడి సంతతి సజీవంగా ప్రపంచం నలుమూలలా విజయ యాత్ర చేస్తూనే వుంది. విశాలను గురించి వాడెవడో వ్రాసిన జాబు చూచుకొని నవ్వుకొన్నాను. "విశాల"కూ చూపించాను. విశాలకు అజ్ఞాత వ్యక్తిమీద అంతకోపం వస్తుందని తెలిస్తే అంత పని చేసేవాణ్ణి కాను.

"బ్రూట్స్" చూడు మురారి అంటూ కన్నీరు పెట్టింది విశాల. ఆకన్నీరు చూచి మళ్ళీ నవ్వుకొన్నాను. నేను నవ్వుకొన్నది విశాల అమాయకతకు అనుకొన్నాను కాని — విశాల నీలినీడలను వెంటాడుతోందని నాకేం తెలుసు—...?

ఏమంచి రోజున "విశాల" నాబంగళాకు వేంచేసి నాకు శాంతిని, వెలుగును, స్వర్గాన్ని ప్రసాదిస్తుందనుకొన్నానో, ఆ శుభదినాన్ని పురస్కరించుకొనే విశాల విశాల ప్రపంచంలోనికి తొలగిపోయింది నాతో మాటమాత్రం అయినా అనకుండా!

ఎందుకో......?

మాద్రైవరు గురవయ్య దగ్గరనుండి పూరిలోని అవాల గోపాలం, తలా ఓ కారణాన్ని వూహించి 'ఇందుకు' అని తృప్తి పడ్డారు. ఎక్కువ మంది అభిప్రాయం మురారి జీతం, ఆస్తి, హోదా కన్నా, బదిలీ అయిపోయిన ఇంజనీరుగారి ఆస్తి, హోదా ఎక్కువని.

నేనేమీ ఆలోచించలేదు. అలసి పోయాను. లీలామాత్రంగానైనా లేకుండా మరోసారి కూలిపోయిన నాగాలి మేడను నిర్లిప్తంగా చూస్తూ వుండి పోయాను.

"ఈ నీ దుశ్చర్యవలన మొగ్గిన సంబంధాలు తిరిగిపోయాయి ఏం...లాభం? చదువు...ఉద్యోగం ఆస్తి అన్నీ వున్నాయి.నీలో లేనిది సంఘం అంటే "లక్ష్యం—" అంటూ మామయ్య జాబు వ్రాసారు. మామయ్య వ్రాసిన జాబులోని ప్రతి అక్షరం వెనుక మామయ్యబాధ....వ్యధ కనిపించాయి. మామయ్యది బంధుప్రీతి. వెలకట్టలేని బంధుప్రీతి. లేకుంటే కలసిరాని నాతో ఆయనకెందుకీ అహొరాత్ర యాతన. ఈ కులినాయకునకు వివాహం చేయాలని ఎందుకు ఆయన అంత తాపత్రయ పడతారు?

ఇక ఆయన నా మొహం చూడరు.

నాశక్తి కొలది సత్కార్యాలు చేస్తూ జీవితాన్ని గడపాలని నిశ్చయించుకొన్నాను. ఈ ఆదర్శ జీవితంలో పరమార్థాలివి. సత్కార్య నిర్వహణలో స్వార్థం లేదు. స్వార్థం లేదు అంటే అధికార వ్యామోహానికి ధన అపేక్షకు ముఖ్యంగా "స్త్రీ" ఆకర్షణకు దూరంగా మసలటమే.

దిక్కూ, దివాసి లేని అనాధ బాలబాలికలకు ఆశ్రయం కల్పించాలంటూ వచ్చిన 'పార్థసారధి' గారికి నాసర్వసహాయ సంపత్తిని ఇచ్చాను. బీద విద్యార్థులకు జీతాలకూ, పుస్తకాలకూ నాశక్తి కొలది సాయపడ్డాను. ఉత్తమ విద్యార్థులకు అమ్మపేర ఒక "స్కాలర్‌షిప్" ఏర్పరచాను. గతాన్నంతా ఒక కలగా భావించి, త్రుంచివేసి నిర్లిప్తంగా కాలాన్ని గడపటంలో నిమగ్నమయ్యాను.

* * *

చీకటి తెరలలోకి జారిపోయిన నా గత జీవితాన్ని మరల బయటకు లాగి, దైవోపహతుడనయిన నన్ను విధి ఇంకా లేనిపోని ఆశలతో తన విష బాహారాలలోకి లాక్కొంటుందని నాకేం తెలుసు....?

ప్రొద్దున్నే కూర్చొని బంగళాలోనే ఏమో ముఖ్యమైన కాగితాలు చూచుకొంటున్నాను.

"నమస్కారమండి"

తల ఎత్తాను.

నాపేరు సుశీల. ఈ సంవత్సరమే కళాశాలలో చేరాను. నాన్నలేరు. తాతగారు వృద్ధులు. పుస్తకాలు, జీతం కట్టుకొనే స్థితి లేదు. మీలాంటి వారు సహాయం చేస్తే.......

జేబులో చేయి పెట్టాను. 10 రూపాయిల కాగితాలు పది వచ్చాయి. ఒకే విద్యార్థినికి ఇంత సాయం చేయటం సబబుకాదేమో అనిపించినా, ఆ అమ్మాయి అదృష్టం అనుకొని— "ఇందా" అని ఇచ్చాను.

క్షమించండి. మేమూ ఒకప్పుడు కలవాళ్ళాన్ని పూరికే తీసుకోను. దీనికి ప్రతిఫలంగా రోజూ మీఇంట్లోపనికి పనికివచ్చే విస్తళ్ళు కుట్టి యిస్తాను—" అంది.

'ఎందుకూ? అనవసరం' అన్నాను.

మీరు శ్రీమంతులు. విస్తళ్ళు వాడరు, కాని, దయవుంచి నా శ్రమను అంగీకరించండి. గృహ





ఎగ్జిమాకు


మొటిమలకు

కోతలకు

గాయములకు

బొబ్బలకు

జర్మెక్స్







లిటిల్స్
ఓరియంటల్ బామ్ అండ్
ఫార్మస్యూటికల్స్ లిమిటెడ్,
మద్రాసు—2

పరిశ్రమలాంటి ఈ చిన్న పనులను ప్రోత్సహించండి. నాకు తృప్తివుంటుంది. నా పైస్కూలు జీవితాన్నంతా ఇలాగే గడిపాను.

ఆశ్చర్య పోయాను. ఆ సుశీల ఉత్సాహాన్ని చంపటానికి ఇష్టంలేక పోయింది. అంగీకారమూ, అనంగీకారమూ కాని మౌనాన్ని తాల్చాను. దాన్ని అంగీకారంగానేభావించి'మీకెన్ని విస్తళ్ళుకావాలి—' అని ప్రశ్నించింది.

నాలోని ఏదో అప్రయత్న శబ్దం—5" అంది.

అయితే 5 × 2 = పది అంటూ నమస్కారం చెప్పి సుశీల వెళ్ళిపోయింది. సుశీల వెళ్ళిపోయాక కొన్ని నిమిషాల తరువాత కాని నాకు తెలిసింది


## ఉచితం! ఉచితం! ఉచితం!

## అందమైన 4 క్యాలండర్లు

నాలుగు పెంట్లు అనగా చైనాబోకే, హనీ మూన్, జపన్‌ఫ్లోర్, కదిర్‌పవాయ్ ఒకటిన్నర గ్రాము ప్యాకింగు పోస్టు ఫ్రీ రు. 6—50 కు ఆర్డరు యిచ్చువారికి 4 క్యాలెండర్లు ఉచితం.

**శ్రీ కాయినాథ్ ఏజెన్సీస్,**

పో. బా. నెం. 2315, మద్రాసు , 3.

## డాక్టరుగా వుండండి!

**ఇంటివద్ద నున్నప్పుడు పోస్టల్ ట్యూషన్ ద్వారా ప్రభుత్వ రిజిస్టర్డు కాలేజీనుండి డిప్లొమా పొందగలరు. ఉచిత ప్రాస్పెక్టస్‌నకు వ్రాయండి.**

**INDIAN HOMOEOPATHIC COLLEGE,**
**(A.W.) Jullundur City.**

## సినిమానటులు

మీరు సినీకారులుగాచేరి, నెలకు మంచివరుమానం పొందవలెనన్నచో నేడే మాకు వ్రాయండి. ఉత్తర ప్రత్యుత్తరాలు ఇంగ్లీషు లేక హిందీలో వ్రాయవలెను.

**BOMBAY FILM SERVICE**
**(W.A.P.) Phagwara (N.R.)**


కాదు, అమ్మ, సుజాత, వరలక్ష్మి, విశాలాక్షి, వీళ్ళంతా వుంటేకాని !అన్ని విస్తళ్ళు అవసరం కావని.

రోజూ ప్రొద్దున్నే 'సుశీల' విస్తళ్ళు పట్టుకొని వచ్చి ఇచ్చి పోయేది. తాను సాయంత్రం స్కూలునుండి వచ్చాక కొంతసేపు రాత్రి చదువు అయిపోయాక కొంతసేపు అలా విస్తళ్ళు కుట్టుతుందట. తలితండ్రులు చిన్ననాటనే గతించారు. తాతగారు వృద్ధులు. సంపాదనకు పనికిరారు. తమ్ముడా చిన్నతనంలోనే కాలు పోగొట్టుకొన్నాడు. ఈసంసార భారాన్ని కొద్దిపాటి ఇంటి అద్దెతోను.....తన శ్రమతోను మోస్తూ చదువు సాగిస్తోంది.

సుశీలజాలిగాథ వింటే ఎవరి హృదయం ద్రవించిపోదూ! ఏదో లక్ష్యాన్ని పెట్టుకొని అలక్ష్యంవైపు అష్టకష్టాలూ పడుతూ, వయసుకు మించిన భారాన్ని మోస్తూ, కొన మెరుపు ఆశల నాధారం చేసికొని సాగిపోతున్న 'సుశీల'ను చూస్తే ఎవరి నేత్రాలు సజలాలు కావూ....?

ఒక యంత్రంలా తన కర్తవ్యాన్ని నెరవేర్చుకొంటూ సాగిపోయే సుశీలను ప్రతి ఉషస్సులోనూ చూచేవాడిని విస్తళ్ళు అందించివెళ్ళటానికి వస్తూ వుండగా.

"ఏమండీ! మీకు కుటుంబం లేదటగా మీరెందుకు విస్తరాకులు తీసికొంటున్నారు?" అంటూ ప్రశ్నించింది ఒకనాడు వట్టి చేతులతో వచ్చిన "సుశీల".

నవ్వాను చిన్నగా.

మీనుండి సాయం పొంది—తగిన ప్రతిఫలాన్ని ఇచ్చుకోలేక పోతున్నానన్నమాట —" నొచ్చుకొంది.

"అవును. నాకు కుటుంబం లేదు. నీలాంటి వాళ్ళకు సాయంచేసి తరిద్దామనే నా ఆశయం" అన్నాను.

సుశీల అదోలా చూచింది. తొట్రుపడ్డది. తలవంచుకొంది. ఆమె నేత్రాలనుండి కన్నీటి కణాలు జారిక్రింద పడ్డాయి అక్కడనుండి వెళ్ళిపోయింది.

మరునాడు 'విస్తరాకుల' వేళకు శివకామయ్యగారు వచ్చారు — సుశీల తాతగారు. వస్తూనే! "బాబూ పిచ్చిపిల్ల దానికేం తెలుసు...లక్ష్యాలూ, ఆదర్శాలూ అంటుంది. నన్నుసాకి, ఆపసివాణ్ణి ఉద్ధరిస్తా నంటుంది. అవన్నీ ఎందుకు? ఆచారాలకూ, సంఘానికీ, కట్టుబాట్లకు, ఎదురీది అలసిపోవటం పరుగెత్తి ఎదురు దెబ్బ తినటం, ఏదో నాబొందిలో ఈ ప్రాణం కాస్తా హరి అనేలోగా దానికి ఆమూడుముళ్ళూ పడితే నేను కొండెక్కినంత—" అంటూ ప్రారంభించాడు.

"ఇంతకూ ఏమంటారు—?"

మరేంలేదు బాబూ! దానికి ఆమూడు ముళ్ళూ పడవేయించగల వారు మీరు. మీరుగా పూనుకొంటే....."

సుశీల పెళ్ళికి నేను పూనుకోవటమా....?

మరుగునపడిన అగాధ గాథలు కవుల ముందు సుడులు తిరిగాయి. నాలోని అంతర శక్తులు ఘర్షణపడ్డాయి. నాకు తెలియకుండా, 'సుశీల' చుట్టూ భ్రమిస్తున్న నా ఆకారేఖ తళుక్కుమని బయటపడి పోయింది.

సుశీలను నేనే చేరదీసి ఆదరిస్తే....అర్ధాంగిగా సుశీల నా జీవితానికి ఓ రూపం ఏర్పరుస్తుంది. ఆమెసమస్యలుపరిష్కారమవుతాయి. శివకామయ్యగారు మాతోనే వుంటారు. సుశీల తమ్ముడు ఏదోవిధంగా ప్రయోజకుడు గావచ్చు. ఇది మాత్రం అనాథ జీవితాలను ప్రోచినట్లు ఎందుకు కాదు—? నాలోని సర్వభావాలను కూడకట్టి శివకామయ్యగారి ముందుంచాను.

ఆముసలి ప్రాణం ఎగిసి గంతు వేయలేదు. బల్లమీద కూర్చున్నవాడల్లాదిగి నాపాదాల దగ్గరగా కూర్చున్నారు. "బాబూ! సముద్రం పొంగి వస్తుంటే, ఆ పొంగునుండి తప్పుకోటానికి సముద్రుని దగ్గరకి వెళ్లేవాడిలా మీదగ్గరకొచ్చాను.చెప్పానుగాఆచారవ్యవహారాలలోపుట్టాను. కట్టుబాట్లతో పెరిగాను. సంఘం చూపిన త్రోవనే నడిచాను. కులం అన్న "బిరి" లోనే "ఒద్ది" కూర్చొన్నాను అలాటి నేను ఈనాడు వాటిని త్రుంచలేను—

విశ్చేష్టుణ్ణి అయ్యాను నేను.

మీరెంతో మంచివారని సుశీల చెపుతుంది. నిన్న మిమ్మల్ని వివాహమాడాలనే తన అభిప్రాయాన్ని చెప్పీ చెప్పనట్లు చెప్పింది. కూలి పోయాను. 80 సంవత్సరాల ఈ నిండు జీవితంలో ఎన్నో దశలను అనుభవించాను. సుఖాలను అనుభవించాను.కష్టాలను చవిచూచాను. కాని ఏనాడూ సంఘం నిర్ణయించిన "హద్దును" దాటి ఎరుగను—చిన్నలో కలవలేని నేను... పెద్దలో ఎలా కలుస్తాను—?

మిమ్మల్నే శరణు అనటానికి వచ్చాను. మీరు చెప్పితే అది మనసు మార్చుకొంటుంది—"

అంటూ కాళ్ళావేళ్ళా పడిన శివకామయ్యనికాదని ఎలా అనగలను. ఆ పండు జీవితాన్ని సంధ్యలో "వ్యథ" పాలెలా చేయగలను—? నాసర్వ నాడులను కూడకట్టుకొనిహృదయాన్ని బద్దలవకుండా పొదివి పట్టుకొని "సరే" అని మాట ఇచ్చాను.

నామాట సహాయంవలననే, నా ఆఫీసులో పనిచేస్తున్న "క్లర్కు" మూర్తితో సుశీల వివాహం జరిగిపోయింది. మూర్తి శివకామయ్యగారి దూరపు బంధువు. సర్వం నా భుజస్కంధాల మీదుగా జరిగిందంటూ పెళ్ళిపందిట్లో నలుగురితోను సంతోషంగామాట్లాడుతున్న శివకామయ్యగారి మాటలు వినలేక బంగళాకు వచ్చి గదిలో కూర్చొన్నాను తలుపులు మూసికొని.

సరిగ్గా పదిరోజులక్రితం—శివకామయ్యగారు నాదగ్గరకు వచ్చి వెళ్ళిన నాటి సాయంత్రం సుశీల ఈగదిలోనే కూర్చొని శూన్యంలోకి చూస్తున్న నాదగ్గరకు వచ్చింది.

తన హృదయాన్నిముద్దచేసి నాముందుం

దీనంగా చూచింది. "లేచి నవ్వును తెచ్చికొని పొడిగా నవ్వి—లేదమ్మా.... నీమీద నాకెప్పుడూ "సోదరి" "ప్రేమే" అన్నాను.

"ఆ అమాయక హృదయం స్తంభించి పోయిందేమో—ఆ సుశీల కళ్ళలోని అమాయకమైన కాంతి రాలి చితికి పోయిందేమో.....?" ఈ పాషాణహృదయానికేం తెలుసు—? తాతయ్యగారి అభీష్టానికెదురాడకు— వెళ్ళు" అన్నాను.

సుశీల రెండు అశ్రుకణాల నక్కడరాల్చి వెళ్ళి పోయింది. "తమరు ఏంబోధ చేసారో మాతల్లి మారు మాటాడింది కాదు—" అన్నారు శివకామయ్య గారు తరువాత.

నా జీవితాన్ని ఆ చీకటి గదిలోనే కూర్చొని సమీక్షించుకొన్నాను. సుజాత ముందు అప్రయోజకుణ్ణి అయ్యాను. వరలక్ష్మి నన్ను దురదృష్టవంతుడివి అని చూపింది. విశాల నీవు వంచన చేయబడగలవని నిరూపించింది. సుశీల దగ్గర నేను వంచకుడనే అయ్యాను.

తలుపులను నెట్టుకొని గొడుగు, బెడ్డింగుతో మామయ్య వచ్చారు. "ఏమిట్రా చీకటిలో కూర్చొన్నావు' అంటూ మామయ్య వెనకనే ఎవరో ముసుగుతో కన్పించి ప్రక్కగదిలోకి తప్పుకొన్నారు.

ఎవరది మామయ్యా?" అన్నాను.

"రాధ రా! నాగుండెల్లో చిచ్చు—దురదృష్టవంతురాలంటూ దానిమొహం ఎవరూ చూడరు నాయనా! క్షమించు నీ అనుమతి లేకుండా నీ యింటికి తీసికొని వచ్చాను. భర్త పోయేనాటికి 10 సం. రాలన్నా లేవు. పెంట్రుకలు తీసేది కాదు. అందుకు ఈనాడు అంతా నన్ను ఆక్షేపించేవారే ..... ఏం! చేస్తాం చెప్పు? ప్రాయశ్చిత్తకర్మ చేయించటానికి ముంగండ తీసికొని పోతూ వచ్చాను" అన్నారు మామయ్య.

రాధ బాలవితంతువు. మామయ్య ఏకైక సంతానం. ఆ నిర్భాగ్యురాలి రాతకు ఆ పితృ హృదయమెంత వ్యధల పాలయిందో. రాధను తలచుకొని 'అమ్మ' ముందు ఆయన ఎన్నిసారులు కన్నీరు కార్చారో.......

బంట్రోతు 'శివకామయ్య' గారు పంపారంటూ పండ్లు, కొబ్బరిచెక్కలు, ఆకువక్కలు తెచ్చాడు. వాటితోపాటు పసుపు, కుంకుమ పొట్లాలు కూడ వచ్చాయి.

"విన్నానురా మురారి! పాపం ఆ శివకామయ్య గారి అమ్మాయికి వివాహం చేయించావట. ఏదో సహాయంచేసి వాళ్ళను గట్టెక్కించావు. ఆకాళ్ళు లేని కుర్రవాడిని ఏదో శరణాలయంలో చేర్పించావట. నలుగురూ చెప్పుకొంటున్నారు. సంతోషం నాయనా!" తృప్తిని వెలిపుచ్చారు మామయ్య.

నా ఆలోచనలు రాధ నిర్భాగ్య జీవితంవైపు మరలాయి. దైవం శిక్షించాడు. అమానుషంగా సంఘం హింసిస్తోంది. ఇంతకూ ఆమె చేసిన నేరమేమిటి.......?

ఆలోచనలను ఆపివేశారు మామయ్య—" మురారీ! ఎన్నాళ్ళని ఈ జీవితం..... మంచి సంబంధం తెచ్చాను. గౌరవ కుటుంబీకులు...



"వలజీవులు" —యస్. ఆజాద్

మనలో ఇట్టే కలిసిపోయే రకం. మరేమో..." అంటూ మామయ్య చెప్పుకొని పోతున్నారు.

ఈ దౌర్భాగ్యుణ్ణి ఒక ఇంటివాణ్ణి చేయాలని ఎందుకాయనకీ నిస్వార్థశ్రమ. తన బరువులు తనవికాక, ఈ బంధుప్రీతి అనే బరువును మోస్తానంటారాయన ఎందుకు—?

జల ప్రవాహంలా ఆ "మనుము' విషయాన్ని గూర్చి చెప్పుకొనిపోతున్న ఆ ఉజ్వలమూర్తిని ఒక్కసారి రెండు చేతులతోను పట్టుకొని ఆపాను—

"మామయ్యా! నా జీవితంలో ఈ ఒక్కసారే ఈ భవబంధాలలో బంధించుకోవటానికి ప్రయత్నిస్తాను. అదీ మీరు చెప్పే అమ్మాయితో కాదు..... వితంతు రాధతో, దీనికి రాధ అఇష్టత, మీ అభ్యంతరం'అనే అడ్డంకులతో ఓడిపోతినా అంతే, నేసీ బంధాలకు అతీతంగా దూరంగా తొలగిపోతాను".

మామయ్య తెల్లపోయారు. మాట్లాడలేక పోయారు. స్తబ్ధంగా అలాగే కుర్చీలో అతుక్కుపోయారు.

నాలాంటి ధనికుడూ...పెద్ద ఉద్యోగి, వితంతు వివాహంతో ఆ ప్రతిష్ఠ పాలుకావటం ఆబంధు సముద్రునికి ఇష్టం వుండదు కాని.....హీనుగా ఆశించి నా అంతిమ నిర్ణయాన్ని చెప్పాను.

అగ్ని పర్వతాలు హృదయంలో పెలరేగుతున్నాయి. ఆవ్యధను, బాధను బయటకునెట్టివేయలేక, అలా కుర్చీలో కూర్చొని నిర్వికారంగా దేనిలోకో నిశ్చలంగా చూస్తున్న మామయ్యను చూచాను. ఆ క్రీనీడలో కూడ మామయ్య నేత్రాల నుండి జారుతున్న కన్నీటి కణాలు చూచాను.

"మురారీ...మీ అమ్మ సంకల్పం నెరవేర్చాలని ఎన్నోసార్లు ప్రయత్నించాను. నీవు కలిపి వచ్చినపుడు అవి,అవి కలసివచ్చినపుడు నీవు కలిసిరాలేదు. నన్ను కాదని నీవు సంకల్పనలన్నీ విఫలమయ్యాయి. మరల ఈనాడు నిన్ను "ఒక మరో" ఇంటికి బంధువును చేదామని వచ్చాను. ఈ పరిణామమిలా వుంది. ఈ సంకల్ప వికల్పాలు భగవదధీనాలు నాయనా! ఆభగవంతుడెలా నడిపిస్తాడో అలా నడచి పోవలసిన వారమే—మరి వస్తాను. ఇంటి దగ్గర మీ అత్తయ్యకు ఈ విషయా......."

పూర్తి చేయకుండానే తానేదో అదృష్టాన్ని, పెన్నిధిని,రాధకు మోసికొని పోతున్నట్లు వెళ్ళి పోయారు మామయ్య తెల్లవారకముందే—

శివకామయ్యగారు పంపిన కుంకుమ పొట్లం చేతికి తీసికొని 'రాధ' ఉన్న గదిలోకి నడిచాను. జీవితంలో మొదటిసారి కామాక్షి 'ఆనంద బాష్పాలను తుడుచుకొంటూ దేవుని పటంముందు మోకరిల్లి కన్పించింది రాధ. "ఈ సంకల్పం మీది స్వామీ—" అంటూ.

★